RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 46 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 20 నవంబర్ 2024

# 2027లోపు పోలవరం పూర్తి చేస్తాం...!!

- రాష్ట్రానికి పోలవరం జీవనాడి
- పోలవరం పూర్తయితే కరవుకు మంగళం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులు రెండు కళ్లు
- ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు
- పోలవరం ఆలస్యం అవుతుందనే పట్టిసీమ ద్వారా నీళ్లు
- సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు
- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ



అమరావతి,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి: పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే కరవుకు చెక్ పెట్టినట్లే అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై లఘు చర్చలో భాగంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లుగా భావించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామన్నారు.

మిగతాది 2లో...

## మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు

**రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు**
**: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మండలి సమావేశాలకు హాజరైన పవన్**
**సచివాలయాలకు రంగులు వేసేందుకు, తొలగించేందుకు**
**రూ.101 కోట్లు అని వెల్లడి**
**హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించారని వివరణ**



అమరావతి,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి: గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జవాబిచ్చారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు.
గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారుమిగతాది 2లో...


2లో

## అయ్యన్నపాత్రుడిపై కూడా ఫిర్యాదు చేశాం.. చర్యలు తీసుకోరా?

**: అంబటి రాంబాబు**

జగన్ పై పోస్టులు పెడుతున్నారంటూ అంబటి ఫిర్యాదు
ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
లోకేశ్ చేసిన ట్వీట్లపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్న

## గత నాలుగేళ్లలో భారీగా ఇసుక దోపిడీ

**సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం అఫిడవిట్**

**నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు**

న్యూఢిల్లీ, ,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి: ఏపీలో గత నాలుగేళ్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీకి గురైనట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అఫిడవిట్‌ను సమర్పించింది. గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్ ద్వారా ఇసుక దోపిడీని ప్రభుత్వం అంచనా వేసింది. 13 ఎఫ్ఐఆర్‌లను ఏపీ ప్రభుత్వం నమోదు చేసింది. గత నాలుగేళ్లలో 465.36 హెక్టార్లలో 46.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని... దాదాపు 63 కేసుల్లో వివిధ సంస్థలకు ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై గతంలో జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. జేపీ వెంచర్స్‌కు దాదాపు రూ. 18 కోట్ల జరిమానాను గ్రీన్ ట్రిబ్యునల్ విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. సెప్టెంబర్ 13న



సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్ ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి ఇసుక అక్రమాలను ఏపీ ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చింది.మిగతాది 2లో...

## ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**ఎన్నికకు నామినేషన్ల పరిశీలన పూర్తి**



అమరావతి,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి: : ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నామినేషన్ల పరిశీలన పూర్తయింది. ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు నిబంధనలు ప్రకారం ఉన్నాయని రిటర్నింగ్ ఆఫీసర్ ఆమోదించారు. ఈనెల 21 వరకు ఉపసంహరణకు గడువు ఉన్న సంగతి తెలిసిందే. డిసెంబర్ 5వ తేదీన ఎన్నికలు జరగనుండగా.. డిసెంబర్ 9న ఫలితాలు విడుదల కానున్నాయి. ఆరు జిల్లాల పరిధిలో 16036 మంది టీచర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎన్నికలు జరగ్గా ఈ సారే అతి తక్కువ నామినేషన్లు దాఖలు కావడం గమనార్హం. ఈ స్థానానికి 2021లో ఎన్నికలు జరగగా.. పీడీఎఫ్ అభ్యర్థి షేక్ సాబ్జీ ఎన్నికయ్యారు రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోవడంతో ఉప ఎన్నికలు వచ్చాయి.

## వివేకా హత్య కేసు ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు


2లో

## వాడివేడిగా సాగిన ఏపీ శాసనమండలి

- పలు అంశాలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలమధ్య మాటల యుద్ధం
- మదనపల్లె ప్రభుత్వ దస్త్రాల దహనం అంశం విమర్శలు
- కేసులో ఎలాంటివారున్నా వదిలిపెట్టేది లేదన్న మంత్రి
- రుషికొండ ప్యాలెస్ వ్యవహారంపైనా వాడివేడిగా చర్చ

2లో



## ఉద్యోగాల జాతరకు రంగం సిద్ధం



చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం...
ఏపీలో పెట్టుబడులు పెట్టే సంస్థలపై చర్చ
ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సాహకాలు
పరిశ్రమలకు అనుమతులు, భూకేటాయింపులకు ఆమోదం

# గత నాలుగేళ్లలో భారీగా ఇసుక దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

గత నాలుగేళ్లలో జరిగిన ఇసుక అక్రమాలన్నింటినీ 329 పేజీలలో సాక్ష్యాలతో సహా సుప్రీం కోర్టుకు ఏపీ ప్రభుత్వం వివరించింది. "రాష్ట్రవ్యాప్తంగా ఇసుక వనరులున్న ప్రాంతాల్లో జరిగిన అక్రమ తవ్వకాలను గుర్తించడానికి ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ) ద్వారా శాటిలైట్ ఇమేజ్‌లను ఉపయోగించి అధ్యయనం చేస్తున్నాం. అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఆధారంగా ఈ సంస్థ శాస్త్రీయమైన సాంకేతిక మద్దతు అందిస్తోంది. జీడీ స్టీరియో డేటా, 2డీ గూగుల్ ఎర్త్‌ప్రో ఇమేజెస్‌ను ఉపయోగించి అధ్యయనాన్ని కొనసాగిస్తున్నాం. లోతైన అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 478 ఇసుక రీచ్‌ల జియో కోఆర్డినేట్స్‌ను ఏపీఎస్ఏసీకి అందించాం. ఇప్పటి వరకు అక్రమంగా ఇసుక తవ్విన 135 ప్రాంతాలను గుర్తించారు. దీనిపై తదుపరి విశ్లేషణ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏపీఎస్ఏసీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం 2021-24 మధ్యకాలంలో 465.26 హెక్టార్లలో 46,52,600 ఘనపు మీటర్ల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలింది. ఆగస్టు 23న సమర్పించిన అఫిడవిట్ ప్రకారం జేపీవీఎల్ సంస్థకు 9 కేసుల్లో షోకాజ్ నోటీసులు, రూ.916.19 కోట్లకు డిమాండ్ నోటీసులు జారీ చేసింది. దీనికి అదనంగా జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమా సంస్థలకు 27 కేసుల్లో షోకాజ్ నోటీసులిచ్చాం. ఆగస్టులో అఫిడవిట్ దాఖలు చేసే సమయానికి చర్యలు తీసుకోని సంస్థలపై ఇప్పుడు కొత్తగా 25 కేసుల్లో చర్యలకు ఉపక్రమించాం. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమాలతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన ఇతర సంస్థలపై మొత్తం 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. ఈ సంస్థలు చేసిన నేరాల తీవ్రత, దానివల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వేగంగా దర్యాప్తు జరిపి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డీజీపికి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర గనుల శాఖ అక్టోబర్ 18న లేఖ రాసింది. దీనికితోడు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంలో విఫలమైన జిల్లా గనులు, భూగర్భవనరులశాఖ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే అధికారులందరికీ షోకాజ్ నోటీసులిచ్చాం. ఇసుక అక్రమ తవ్వకాల చుట్టూ ఉన్న కార్యకలాపాలపై ఏసీబీ విచారణ కూడా చేయిస్తున్నాం. రాష్ట్రంలో చట్టవిరుద్ధమైన ఇసుక తవ్వకాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యవహారంలో పారదర్శకత తీసుకొచ్చి, అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టడానికి ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ప్రారంభించాం" అని ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది.

## కామన్ డంపింగ్ యార్డుల ఏర్పాటుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు శాసనమండలి సమావేశాలకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాలకు రంగుల అంశంపై మండలిలో ఆయన సమాధానమిచ్చారు. గతంలో సచివాలయాలకు రంగులు వేసేందుకు, వేసిన రంగులు తొలగించేందుకు రూ.101.81 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. రంగులు వేసేందుకు రూ.49.8 కోట్లు... రంగులు తొలగించేందుకు 52.73 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు.

ఇతర కార్యాలయాలకు కూడా రంగులు వేశారని, ఆ ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయని పవన్ తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించి నిర్దేశిత రంగులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.

# విశాఖలో లా స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారం

నవంబర్ 19ఆంధ్ర ప్రగతి: కామాంధులు రెచ్చిపోతున్నారు. తప్పులు చేయవద్దని పోలీసులు వార్నింగ్ ఇచ్చినా పట్టించుకోలేదు. లేటెస్ట్‌గా న్యాయ విద్య స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు నలుగురు యువకులు. ఈ ఘటనపై బాధితురాలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అత్యాచారం సమయంలో బాధితురాలిని నగ్నంగా వీడియోలు తీసి బెదిరించారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితుల్లో ఒకరు బాధితురాలితో రెండు నెలల నుంచి పరిచయం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. పోలీసుల విచారణలో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.

# అయ్యన్నపాత్రుడిపై కూడా ఫిర్యాదు చేశాం.. చర్యలు తీసుకోరా?: అంబటి రాంబాబు

అమరావతి,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి:

వైసీపీ అధినేత జగన్, ఆయన కుటుంబసభ్యులపై టీడీపీ సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారని గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ పై గతంలో లోకేశ్ చేసిన అనుచిత ట్వీట్లపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. లోకేశ్ ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ పై గతంలో అయ్యన్నపాత్రుడు కూడా అసభ్యకర వ్యాఖ్యలు చేశారని... ఆయనపై కూడా ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకోవాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడబోమని... న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.

# వివేకా హత్య కేసు ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ,,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి:

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వివేకా హత్యకేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై మంగళవారం సుప్రీంలో విచారణ ప్రారంభించారు. వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.ఈ వ్యవహారంలో అప్రూవర్‌గా మారిన వ్యక్తిని శివశంకర్‌రెడ్డి కొడుకు జైలుకు వెళ్లి బెదిరించాడని సునీత తరపు న్యాయవాది సిద్దార్థలూథ్ర ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఒక ప్రైవేటు డాక్టర్‌గా ఉన్న వ్యక్తి జైలుకు వెళ్లి సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని లూథ్రా పేర్కొన్నారు. వెళ్లిన డాక్టర్ రెగ్యులర్‌గా వెళ్లే వారా కాదా అని సీజేఐ ప్రశ్నించింది. డాక్టర్ చైతన్య జైలు నిబంధనలకు విరుద్ధంగా వెళ్లారని, ఆయన రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు నిర్వహించే డాక్టర్ కాదని న్యాయవాది తెలిపారు. ఈ కేసులో డాక్టర్ చైతన్య, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతివాదులుగా చేర్చాలన్న సునీత తరపు న్యాయవాది కోరారు.అవినాష్ రెడ్డి వివేకా హత్య కేసులో 8వ నిందితుడిగా ఉన్నారని, కేసు దర్యాప్తులో కీలకమైన వ్యక్తి అని లూథ్రా పేర్కొన్నారు. సునీత న్యాయవాది వాదనలను సమర్థించిన సిజెఐ ధర్మాసనం. ఇరువురిని ప్రతివాదులుగా చేర్చడానికి అంగీకరించింది. ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, శివశంకర్‌రెడ్డి కొడుకు చైతన్య రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి 3కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# 2027లోపు పోలవరం పూర్తి చేస్తాం...!!

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని.. పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. నీటి సంరక్షణకు చర్యలు తీసుకుందామని.. సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. "పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం. ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశాం. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేశాం. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం మేర పూర్తి చేశాం. 28 సార్లు ప్రత్యక్షంగా ప్రజెక్టును సందర్శించాను. 80 సార్లకుపైగా ప్రాజెక్టుపై వర్చువల్‌గా సమీక్షించాను. తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేది.మాపై కక్షతో పోలవరం ప్రాజెక్టు ఆపేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. మూర?త్వం, చేతకానితనం వల్ల గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ఆపేసింది. 2014-19 మధ్య మేం కష్టపడితే.. వైకాపా ప్రభుత్వం వచ్చి నాశనం చేసింది. తొందరపాటు తగదని కేంద్ర సంస్థ చెప్పినా.. గత ప్రభుత్వం వినలేదు. సరిగా పర్యవేక్షించకపోవడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ఒక వ్యక్తి దుర్మార్గపు ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయి. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రానికి రూ. వేల కోట్లు నష్టం వాటిల్లింది. కేవలం 3.08 శాతం పనులు మాత్రమే చేసింది. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా. అర పర్సెంటా అని అవహేళన చేశారు. రాయలసీమలో ఎక్కడ చూసినా తెదేపా ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఉన్నాయి. పోలవరం ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుంది. 2014-19 మధ్య ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం కేవలం రూ.4,099 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టుకు రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభం కానుంది. 2026 మార్చిలోపు డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. 2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రహదారుల నిర్వహణపై వినూత్నంగా ఆలోచించానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ అప్పగించే యోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. "ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులపై లక్షలాది గుంతలు ఏర్పడ్డాయి. రోడ్ల మరమ్మతులకు రూ.850 కోట్లు మంజూరు చేయడంతో పనులు జరుగుతున్నాయి. జనవరిలో పండుగల సందర్భంగా రాష్ట్రానికి ఎవరైనా వస్తే మెరుగైన రహదారులు కనిపించాలనే ఉద్దేశంతో.. దృఢ సంకల్పంతో ముందుకుపోతున్నాం. మన దగ్గర డబ్బుల్లేవు.. ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుంది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో ఉన్న రోడ్ల నిర్వహణ జాతీయ రహదారుల మాదిరిగా టెండరు పిలిచి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి ఇస్తాం. గ్రామం నుంచి మండల కేంద్రానికి ఎక్కడా టోల్ ఫీజు ఉండదు. మిగిలిన చోట్ల టోల్ ఉంటుంది.. అది కూడా బస్సులు, కార్లు, లారీలకు మాత్రమే యూజర్ ఛార్జి ఉటుంది. ఈ విధానం బాగుంటుందని సభ్యులంతా భావిస్తే ప్రయోగాత్మకంగా గోదావరి జిల్లాల్లో అమలు చేద్దాం" అని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు.

# వాడివేడిగా సాగిన ఏపీ శాసనమండలి

**పలు అంశాలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలమధ్య మాటల యుద్ధం**
**మదనపల్లె ప్రభుత్వ దస్త్రాల దహనం అంశం విమర్శలు**
**కేసులో ఎలాంటివారున్నా వదిలిపెట్టేది లేదన్న మంత్రి**
**రుషికొండ ప్యాలెస్ వ్యవహారంపైనా వాడివేడిగా చర్చ**



అమరావతి,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి:

మదనపల్లె ప్రభుత్వ దస్త్రాల దహనం అంశం శాసనమండలిని కుదిపేసింది. ఈ కేసులో ఎలాంటివారున్నా వదిలిపెట్టేది లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం సభలో మదనపల్లె దస్త్రాల ఘటనకు సంబంధించి టీడీపీ సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మాట్లాడిన రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేరు ప్రస్తావించారు. వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం చోటు చేసుకుంది.విచారణ జరుగుతున్న సమయంలో వ్యక్తుల పేర్లు ఎలా ప్రకటిస్తారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సభ్యులపై బురద జల్లడం సరికాదన్నారు. రికార్డుల నుంచి ప్రకటించిన వ్యక్తుల పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈలోగా ఛైర్మన్ జోక్యం చేసుకుని సభ్యులను వారించే ప్రయత్నం చేశారు. వ్యక్తుల పేర్లు వెల్లడించకుండా మాట్లాడాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ నోరు విప్పారు. సీఐడీ దర్యాప్తులో ఉన్న అంశాలను తాను ప్రస్తావించానని అన్నారు. మొత్తం 2,400 ఫైళ్లకు నిప్పు పెట్టారని తెలిపారు. ఘటన విషయం తెలియగానే అధికారులు, పోలీసులు అక్కడి వెళ్లారని తెలిపారు మంత్రి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దస్త్రాలు తగలబడినట్టు అక్కడ ఎలాంటి ఆనవాళ్లు లేవన్నారు. కుట్ర పూరితంగా ఘటన జరిగినట్టు కనిపించిందన్నారు. సీసీటీవీ కెమెరా అప్పుడు పని చేయకపోవడం, మోటారు ఆయిల్ అక్కడ ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ క్రమంలో సీఐడీ దర్యాప్తుకు ఆదేశించామన్నారు. ఘటనలో కొందరి మాజీ అధికారుల పేర్లు ప్రస్తావించారు మంత్రి అనగాని. వీరంతా మాజీ మంత్రి అనుచరులుగా ఉన్నారని వివరించారు. దీనిపై సీఐడీ లోతుగా విచారణ చేస్తోందని, దాన్ని నిర్ధారించాల్సి వుందన్నారు. మదనపల్లెలో మొత్తం 13, 445 ఎకరాలు ఉండగా, చట్ట ప్రకారం జరిగింది 8,882 ఎకరాలని అన్నారు. చట్ట ప్రకారం కాకుండా 4,500 ఎకరాలని తేల్చి చెప్పారు మంత్రి అనగాని సత్యప్రసాద్. సాక్షాలను బూడిద చేశారన్నారు. అందులో నుంచి అసలు విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్ వ్యవహారంపై వైసీపీ డిఫెన్సులో పడిపోయింది. మంత్రుల నుంచి ఎదురుదాడి మొదలుకావడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. చివరకు వాటిని వైసీపీ ప్రభుత్వ భవనాలుగా తేల్చేసింది. ప్రభుత్వం మీది.. ఏం చెయ్యాలో చేసుకోండంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు వైసీపీ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ. రుషికొండ ప్యాలెస్ అంశంపై మండలిలో ఎమ్మెల్సీ రామారావు పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంగా టూరిజం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. అక్కడ హరిత రిసార్ట్స్ వల్ల ఏడాదికి 7 కోట్లు నుంచి 16 కొట్ల వరకు ఆదాయం వచ్చేదన్నారు. 58 గదులతో అద్భుతమైన హరిత రిసార్ట్స్ ఉండేదన్నారు. వాటిని పడగొట్టి ప్యాలెస్‌ను కట్టారన్నారు. దీనివల్ల రుషికొండకు అపారమైన నష్టం కలిగిందన్నారు. రాష్ట్రంలో ఈ తరహా బీచ్ ఎక్కడా లేదన్నారు. ప్యాలెస్ కట్టి దాన్ని ఏడు బ్లాకులు విభజించారన్నారు. తొలుత అప్లికేషన్ పెట్టినప్పుడు బెటర్ రిసార్ట్స్ చేస్తామని చెప్పి, ఏడాది కిందట ముఖ్యమంత్రి నివాసమంటూ మాట్లాడారని దుయ్యబట్టారు సదరు మంత్రి. ఇందుకోసం 481 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. లోపల ఇంద్రభవనం మాదిరిగా ఉందన్నారు. బెటర్ రిసార్ట్స్ అన్నప్పుడు, నిర్మాణం సమయంలో మిగతావారిని ఎందుకు అనుమతించలేదని ఎదురుదాడి మొదలుపెట్టారు.జీవోలన్నీ ఒక్కసారి పరిశీలించాలని ఛైర్మన్‌కు వివరించారు మంత్రి దుర్గేష్. అన్నింటినీ మీ దగ్గర పెడతామన్నారు. దీనిపై తేల్చాలని మంత్రి డిమాండ్ చేశారు. ఓపెన్ డిబేట్‌కు మేం సిద్ధమేనని సవాల్ విసిరారు మంత్రి. ఎక్కువ ఏరియాను ధ్వంసం చేశారని, దీనిపై విచారణ జరుగుతోందని, త్వరలో నివేదిక వస్తుందన్నారు.ఈలోగా మంత్రి అచ్చెన్నాయుడు జోక్యం చేసుకున్నారు. 26000 ఎస్ఎఫ్‌టీలో ప్యాలెస్‌ను నిర్మించారన్నారు. అక్కడ ఖర్చు చేసిన నిధులతో 2,600 మంది పేదలకు ఇళ్లు కట్టించవచ్చన్నారు. ప్యాలెస్ చూస్తే గుండె ఆగిపోతుందన్నారు. మీరు వస్తామంటే బస్సు వేసి మిమ్మల్ని తీసుకెళ్లి చూపిస్తామన్నారు. క్షమాపణలు చెప్పాల్సిందిపోయి, ఎదురుదాడి చేస్తారా అంటూ మండిపడ్డారు మంత్రి.వెంటనే ప్రతిపక్ష నేత బొత్స మాట్లాడుతూ.. ప్రభుత్వ భవనాల కోసం కట్టామన్నారు. అందులో ముఖ్యమంత్రి లేదా ప్రధాని ఎవరైనా ఉండొచ్చనని అన్నారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ప్యాలెస్‌ను పరిశీలించారన్నారు. అది ప్రభుత్వ భవనమని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది మీరేనని అన్నారు. ఏం చేస్తారో చేయ్యాలంటూ తన ప్రసంగాన్ని విపక్ష నేత బొత్స ముగించారు.

# ఉద్యోగాల జాతరకు రంగం సిద్ధం

అమరావతి,నవంబర్ 19ఆంధ్ర ప్రగతి:

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్)కి సంబంధించి తొలి సమావేశం జరిగింది. ఏపీలో వివిధ సంస్థల పెట్టుబడుల ప్రతిపాదనలు, ఎంవోయూలు, ఒప్పందాల పురోగతి వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో జరిగిన వివిధ ఒప్పందాలను, వాటి ప్రస్తుత స్థితిగతులను కూడా సమీక్షించారు.

ఈ సమావేశంలో రూ,85 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. 33,966 వేల ఉద్యోగాలు కల్పించే 10 పరిశ్రమలకు అనుమతుల మంజూరు, భూ కేటాయింపులకు పచ్చజెండా ఊపారు.

1. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్ ప్లాంట్- రూ.61,780 కోట్లు (21 వేల ఉద్యోగాలు)
2. ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్- రూ.5,001 కోట్లు (1,495 ఉద్యోగాలు)
3. కల్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్- రూ.1,430 కోట్లు (565 ఉద్యోగాలు)
4. టాఫే ఫారేషియా ఇండియా లిమిటెడ్- రూ.76 కోట్లు (250 ఉద్యోగాలు)
5. ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్- రూ.3,798 కోట్లు (200 ఉద్యోగాలు
6. ఆజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్- రూ.1,046 కోట్లు ( 2,381 ఉద్యోగాలు)
7. డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్ పీ- రూ.50 కోట్లు (2 వేల ఉద్యోగాలు)
8. ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్- రూ.8,240 కోట్లు (4 వేల ఉద్యోగాలు)
9. గ్రీన్ కో సోలార్ ఐఆర్ఈపీ లిమిటెడ్- రూ.2 వేల కోట్లు (1,725 ఉద్యోగాలు)
10. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ రూ.1,662 కోట్లు (350 ఉద్యోగాలు)

ఆయా సంస్థలు ఇచ్చే ఉద్యోగాల సంఖ్యను బట్టి ప్రోత్సాహకాలు ఇవ్వాలని నేటి ఎస్ఐపీబీ సమావేశంలో నిర్ణయించారు. ఇటీవల ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగా ప్రోత్సాహకాలు ఉండనున్నాయి.

కాగా, ఎస్ఐపీబీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 20 నవంబర్ 2024

# భగవద్గీత మత గ్రంథం కాదు..

## మానవులలోని మాలిన్యాన్ని తొలగించే గ్రంథం.!

- ● మృగ తుల్యులు కాకుండా తీర్చిదిద్దే గ్రంథం.
- ● ఐన్స్టీన్ నుండి అబ్దుల్ కలామ్ వరకు భగవద్గీత నుండి స్ఫూర్తిని పొందినవారే.
- ● డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



ఆంధ్ర ప్రగతి కౌతాళం నవంబర్ 20:
భగవద్గీత ఒక మత గ్రంథం కాదని, ఈ ప్రపంచంలో ఎందరినో మహనీయులుగా తీర్చిదిద్దిన, దిద్దుతూ ఉన్న భగవానుని దివ్య ప్రబోధం అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి ఉద్ఘాటించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కౌతాలం మండలం, పొదలకుంట మదిర గ్రామంలోని శ్రీ హనుమంతావధూత ఆశ్రమం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు భగవద్గీతపై ప్రవచించారు. ఆధునిక కాలంలో ఐన్స్టీన్ నుండి అబ్దుల్ కలాం వరకు భగవద్గీత నుండి స్ఫూర్తిని పొందినవారేనని, అనేక మేనేజ్మెంట్ కోర్సులలో శిక్షణ పొందేవారికి అందించే సారాంశం కూడా భగవద్గీతలోనిదేనని అన్నారు. భారతీయ తాత్విక చింతన పట్ల, సంస్కృతి పట్ల అవగాహన లేని కొందరి కారణంగా ధర్మ వ్యాప్తికి, సంస్కృతి వ్యాప్తికి అవరోధం కలుగుతున్నదని అన్నారు. భగవద్గీను మతగ్రంథాలతో పోల్చడం పూర్తిగా అవగాహనా రాహిత్యమేనని అన్నారు. తదనంతరం హిందూ ధర్మ ప్రచారకులు చెన్నూరు ఈశ్వరరెడ్డి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక సంగీతోపన్యాసం భక్తులను తన్మయులను చేసినది. ఈ కార్యక్రమానికి వి. పద్మానాభాచారి చక్కటి వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.రంగస్వామి, శ్రీ ఉటకనూరు బరిబసవలింగస్వామి మఠం నిర్వహకులు కె.పంపారెడ్డితాత, గ్రామ భక్త మండలి సభ్యులు బి.మల్లయ్య, కె.రామయ్య, బాలయ్య తాత కె.వెంకప్ప, విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార ప్రముక్ సీతారాముడు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు వినతి.!

-మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను కోరిన ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 19:
కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి కోరారు. వెలగపూడి సచివాలయం లోని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ పేషీ కార్యాలయంలో ఎమ్మిగనూరు న్యాయవాదుల సంఘం ప్రతినిధులతో కలిసి మంత్రి ఫరూక్ ను ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కలిశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అవసరం, ఆవశ్యకతలపై న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఎమ్మిగనూరు దివంగత టిడిపి నేత బివి మోహన్ రెడ్డి తో తనకు ఉన్న వ్యక్తిగత అనుబంధం ను మంత్రి ఫరూక్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి తో పంచుకున్నారు. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వంలో బివి మోహన్ రెడ్డి తో కలిసి కీలకమైన మంత్రిత్వ శాఖలకు ప్రాతినిధ్యం వహించడం, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులకు సంక్షేమ కార్యక్రమాలకు తామిద్దరం చేసిన కృషిని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుపై వీలైనంత త్వరగా కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి , న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు.

# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమల భూసేకరణ పూర్తిచేయండి.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 19:
జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమలు భూసేకరణకు సంబంధించి ప్రతిపాదనలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో పెండింగ్ లో ఉన్న భూసేకరణపై జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి ప్యాకేజీ 4 కింద నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూరు మండలాలు మీదుగా వెళ్లే రహదారి భూసేకరణకు సంబంధించి 39 ఎకరాలకు సంబంధించిన క్లైయిమ్స్ సంబంధిత మండల తాసిల్దారుల నుండి క్లైయిమ్స్ తెప్పించుకొని నిశితంగా పరిశీలించి ప్రతిపాదనలు పంపవాలని ఆర్డిఓలను ఆదేశించారు. అలాగే 1.98 కి.మీ సంబంధించిన అడ్డంకులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత వ్యక్తులను సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓలు, తాసిల్దారులను ఆదేశించారు.
167 కె ఒకటవ ప్యాకేజీ క్రింద (నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు) నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లే రహదారి సంబంధించిన క్లైయిమ్స్ అవార్డ్స్ పాసయ్యాయని త్వరితగతిన సంబంధిత క్లైయిమ్స్ తెప్పించుకొని భూమిరాశి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
167 కె ప్యాకేజ్ 4 కింద కొత్తపల్లె, ఆత్మకూరు, ఆత్మకూర్ వెలుగోడు, బండి ఆత్మకూరు, నంద్యాల మండలాల్లో పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ కూడ పాసయ్యాయని త్వరితగతిన సంబంధిత క్లైయిమ్స్ ను భూమిరాశి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 340బి కింద బేతంచెర్ల, డోన్ మండలాల్లో 2.18 కి.మీ ల పరిధిలో పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ ను సంబంధిత తాసిల్దారుల నుండి నివేదికలు తెప్పించుకొని పూర్తిచేయాలని డోన్ ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు.
గుంటూరు - గుంతకల్ డబల్ రైల్వే లైనింగ్ పనులకు సంబంధించిన భూసేకరణను వెంటనే పూర్తి చేసి పంపాలని డోన్, నంద్యాల ఆర్డీవో లను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారుల భూసేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివరాలు తెలుసుకుంటున్నారని... ఇందుకు సంబంధించి భూసేకరణలో ఎలాంటి జాప్యం చేయకుండా వార వారం ప్రగతి కనపరిచేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నంద్యాల అయ్యప్ప స్వాములకు స్పెషల్ రైళ్లు.!

-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 20:
శబరిమల స్పెషల్ ట్రైన్స్ నంద్యాల మీదుగా జిల్లా అయ్యప్ప దీక్ష స్వాముల కోసం కేంద్ర రైల్వే శాఖ నడుపుతుందని, నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములు ఉపయోగించుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. రైలు నెంబర్:07147/07148 మచిలీపట్నం - కొల్లం వయా నంద్యాల..23, 30 డిసెంబర్ రోజూలలో నంద్యాలలో రాత్రి 8:45 కు చేరుకొని కొల్లం కి మరుసటి రోజు రాత్రి 9:30 కు చేరుకుంటుందని, అలాగే కొల్లం లో 25 డిసెంబర్, 01 జనవరి ఉదయాన్నే 2:30 గంటలకు బయలుదేరి నంద్యాలకు మరుసటి రోజు ఉదయం 2:30 కు చేరుంటుందని ఈ రైలు నంద్యాల అయ్యప్ప స్వామి భక్తులకు చాలా ప్రయోజనం అని ఎంపీ శబరి తెలిపారు. స్వామి మాల ధరించిన వారు ఈ రైలు సదుపాయాన్ని ఉపయోగించాలని ఆమె కోరారు.ద

# యూనియన్లకు అతీతంగా జాప్ 32వ వార్షికోత్సవం

## వేడుకల్లో రోగులకు పండ్లు పంపిణీ.






ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:
నంద్యాల నవంబర్ 19 స్థానిక పట్టణంలో జాప్ జర్నలిస్ట్ యూనియన్ 32వ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తు.జాప్ నంద్యాల జిల్లా కన్వీనర్ బి.దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.పి. జమాల్ భాషా ఆధ్వర్యంలో 32 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 200 మంది బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు.32వ వార్షికోత్సవ వేడుకల్లో యూనియన్ లకు అతీతంగా పలువురు జర్నలిస్టులు పాల్గొని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం జాప్ నాయకులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తు ఎన్నో పోరాటాలు చేస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టిందని కొనియాడారు. రాష్ట్రంలో రెండవ అతిపెద్ద యూనియన్ గా నిలిచిన జాప్.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు మంజూరులో ఎంతో కృషి చేసిందని తెలిపారు.త్వరలో నంద్యాల జిల్లా మహాసభ ఏర్పాటుచేసి జిల్లా కమిటీలను ఎందుకు ఎన్నుకున్నేందుకు సన్నద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,ముస్తఫా, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నంద్యాల ట్రెజరర్ జాషువా యలనాటి,మరియు మన తెలుగు దినపత్రిక పాత్రికేయుడు ముసుగు రాజు శివకుమార్ రెడ్డి, గగాధర్ రెడ్డి, గౌరీనాథ్ రెడ్డి,నాగవర్ధన్ రెడ్డి, ప్రకాష్,రసూల్ బాషా, రాజు, సురేష్, నాగరాజు, కిరణ్ కుమార్ లతో పాటు పలువురు జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 20: మండలంలోని బొల్లవరం గ్రామ సచివాలయాన్ని తాసిల్దార్ రమాదేవి మంగళవారం ఉదయం 10 గంటలకు తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్ప ఉన్నారు. ఏ రోజు పని ఆ రోజు పూర్తిచేయాలని, కార్యాలయానికి వచ్చే వారితో సఖ్యతగా మెలగాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని సిబ్బందికి తాసిల్దార్ సూచించారు. తనిఖీ చేస్తున్న సందర్భంలో కొంతసేపటి తర్వాత ఎంపీడీవో దౌలత్, ఈ ఓ ఆర్ డి నాగేంద్ర పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. పలువురు రైతులు తమ సమస్యలను తాసిల్దార్ రమాదేవికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట వీఆర్వో మాధవ్, పంచాయతీ కార్యదర్శి నాగరత్న, టెక్నికల్ అసిస్టెంట్ హితేంద్ర, నాగరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞానంతో అవగాహనాత్మక చర్చ కార్యక్రమం నిర్వహణ

-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.




ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా నవంబర్ 19:
రాజీవ్ గాంధీ మేమోరియల్ ఇంటర్ నేషనల్ స్కూల్ విద్యార్థులతో విజ్ఞానంతోకూడిన అవగాహనాత్మక చర్చ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నిర్వహించారు. ఈ అవగాహనాత్మక చర్చ కార్యక్రమంలో ఎస్పీ గారు విద్యార్థినీ విద్యార్థులతో విజ్ఞానంతో కూడిన ఆసక్తికర విషయాలు అనగా సైబర్ నేరాలు, శిశు కార్మిక వ్యతిరేకం, సాంకేతికత వినియోగం, అవినీతి నిర్మూలన, పోలీసుల పాత్ర, తప్పుడు వార్తల నివారణ, అజాగ్రత్తగా డ్రైవింగ్, మహిళల వేధింపులు వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ సమావేశం ప్రారంభంలో పోలీస్ అధికారి సైబర్ నేరాలు గురించి, సైబర్ నేరస్తుల చేతిలో మోసపోతే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటర్నెట్లో భద్రతా చర్యలు మరియు సైబర్ మోసాలపై ప్రశ్నలు అడిగారు. అధికారి ప్రాక్టికల్ సలహాలు ఇచ్చి, ఇటీవలి సైబర్ మోసాల ఉదాహరణలను పంచుకుని ఆన్లైన్లో అప్రమత్తత అవసరాన్ని వివరించారు.సాంకేతికత వినియోగం దాని లాభాల గురించి మాట్లాడుతూ అదే సమయంలో దుర్వినియోగం ప్రమాదాల గురించి హెచ్చరించారు.పోలీసులు నేరాలను చేదించడానికి సాంకేతికతను ఎలా ఉపయోగిస్తారో ఉదాహరణలతో వివరించారు.సమాజం మరియు పోలీసుల మధ్య మంచి సంబంధాలు ఎలా అవసరమో విద్యార్థులకు తెలియజేస్తూ శాంతి భద్రతలో పోలీసుల పాత్ర గురించి వివరించారు.సమాజంలో సోషల్ మీడియా వేదికగా మరియు ఇతర ప్రసారమాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు వార్తల గురించిన ప్రమాదాలను వివరించి,ఏదైనా సమాచారాన్ని పంచేముందు సరిచూసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలపట్ల జాగ్రతగా ఉండాలని సురక్షిత ప్రయాణం పట్ల అవగాహన కల్పించారు.మహిళల వేధింపులకు గురైతే హెల్ప్ నంబర్లు 100,112 కు కాల్ చేసి పోలీసు వారిని ఆశ్రయించాలని వివరించారు.పోలీస్ అధికారి సమాజంలో జవాబుదారీతనాన్ని పెంచడానికి విద్యార్థులను ప్రోత్సహించి, సమస్యల పరిష్కారంలో పోలీసుల మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు."అవగాహన అనేది భద్రతకు మొదటి మెట్టు. మన యువత సమాజాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాలి," అని జిల్లా ఎస్పీ అన్నారు."ఈ రోజు సమావేశం వల్ల పోలీసుల పనితీరుపై మాకు అవగాహన పెరిగింది," అని ఆర్ జి ఎం ఐ ఎస్ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.ఇలాంటి సమావేశాలు పోలీసులు మరియు యువత తరగతుల మధ్య నమ్మకాన్ని, పరస్పర గౌరవాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆర్జిఎంఐఎస్ ప్రిన్సిపల్ గాయత్రి ,ఉపాద్యాయులు సర్ఫరాజ్,అనిత,మరియు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన

## టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 19:పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 2 లక్షల 48 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 3 గురు బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 2 లక్షల 48 వేల రూపాయలను చెక్కుల రూపంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి సహకరించండి.!

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 19: జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కోరారు. మంగళవారం పాములపాడు మండలంలోని 340 సి జాతీయ రహదారి (కర్నూలు నుండి దోర్నాల) నిర్మాణ పనులను జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, జాతీయ రహదారుల అధికారుల బృందంతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణాలకు సంబంధించి రహదారుల విస్తరణలో భాగంగా కొన్ని ప్రదేశాల్లో జాతీయ నాయకుల విగ్రహాలు, ప్రార్థనాలయాలు, గృహాలు, స్ట్రక్చర్లు తదితర నిర్మాణాలకు సంబంధించిన క్లెయిమ్స్ ను కూడా భూమిరాశి పోర్టల్ లో అప్లోడ్ చేశామని వారం రోజుల్లో సంబంధిత నిర్మాణదారులకు నష్టపరిహారం చెల్లించిన వెంటనే సంబంధిత భూములను స్వాధీనం చేసుకొని ఎన్ హెచ్ అధికారులకు అప్పగించి రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేస్తామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి క్లెయిమ్స్ దారులతోపాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి 2025 అక్టోబర్ మాసం వరకు సమయం ఉందని అయినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు 2025 మార్చి నాటికి పూర్తి చేసి ఇచ్చేందుకు అంగీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాతీయ రహదారి పనులు పూర్తయితే కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాలకు మంచి రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి వెళ్లేందుకు కూడా ఈ రోడ్డు ప్రయాణికులకు సౌకర్యంగా ఉండడంతోపాటు తక్కువ సమయంలో సుదూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూరు మండలాల్లో స్ట్రక్చర్లు కోల్పోయిన వారందరికీ చట్టప్రకారం నష్టపరిహారం ఖచ్చితంగా చెల్లించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి నాగజ్యోతి, సంబంధిత మండల తాసిల్దార్లు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన నంద్యాల కరాటే క్రీడాకారులు

**-విజేతలుగా నిలిచిన హరిప్రియ, వేణు, జయవర్ధన్, రామసాయివర్ధిని.**

**-అభినందించిన డాక్టర్ రవి కృష్ణ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 19:

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కరాటే సంఘం ఆధ్వర్యంలో విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో గత ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల క్రీడాకారులు నలుగురు పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను,శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నవీన్ లను క్రీడా సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జీత్ కునేడో కరాటే సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అభినందించారు.శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు హరిప్రియ, వేణు కుమార్ వెండి పతకాలు, జయవర్ధన్ కాంస్య పతకం, చైతన్య పాఠశాల కు చెందిన రామ సాయి వర్ధిని కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చిన్నారులు కరాటేలో శిక్షణ పొందడం అభినందనీయమని, ఇది స్వీయ రక్షణకు ఉపయోగపడే క్రీడ అని ఆత్మస్థైర్యం,ఆత్మవిశ్వాసం ఇనుమడింప చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు సాయిరామ కృష్ణయ్య, విజయ్ కుమార్, రమేష్, కరాటే మాస్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బేతల్ చర్చిలో జరుగుతున్న ఆర్థిక అరాచక అవినీతినిఅరికట్టాలి

**-చర్చి పెద్దనని చెప్పుకొనే విజయ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ నవంబర్ 20:

నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ లో ఉన్న బేతల్ చర్చిలో చర్చి పెద్దన్ననే చెప్పుకునే జి. టైటాన్స్ విజయ్ కుమార్. ఫేక్ సొసైటీ ద్వారా అనుమతులు తెచ్చుకుని కోట్లాది రూపాయలు డబ్బులు అవినీతి అరాచకాలు పాల్పడుతున్నారని ఇతనిపై జిల్లా కలెక్టర్. సమగ్ర విచారణ జరిపించి ఆర్థిక అరాచక అవినీతిని అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ లో ఉన్న బేతల్ చర్చిలో సంఘ ఎల్డర్ గా




చెప్పుకుంటున్న.జి టైటాన్స్ విజయ్ కుమార్ %ం/శీ% సుబ్బరాయుడు. ( కన్వర్ట్ క్రిస్టియన్) కనీసం చర్చికి రాకుండా సెయింట్ జాన్ స్కూల్ నడుపుకుంటూ రాయలసీమ కోఆర్డినేటర్ గా బేతల్ చర్చి ఎకౌంటు హోల్డర్ గా తన తోటి హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ఉద్యోగి వి వంశీని. అకౌంట్ హోల్డర్ గా పెట్టుకుని చర్చికి వచ్చే కానుకలు లక్షలాది రూపాయలు డ్రా చేసుకొని తన స్కూలు నిర్మాణానికి వాడుకుంటున్నారని వీటిపై ప్రశ్నించే సంఘ సభ్యులపై వారి కుటుంబ సభ్యులపై పోలీసు వారితో తప్పుడు కేసులు పెట్టించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. బేతల్ చర్చిలో వందలాదిమంది ప్రార్థనలకు వచ్చినప్పుడు కానుకలు ఇస్తుంటారని వాటికి లెక్క పక్కలు లేకుండా వాడుకుంటున్నారని వీటిపై జిల్లా ఉన్నత అధికారాలు జరుగుతున్న ఆర్థిక అ రాచకాన్ని అరికట్టి సమగ్ర విచారణ జరిపించి చర్చి కానుకల డబ్బుకు భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించేందుకు సన్నద్ధమ వుతున్నామనిపై నాయకులు తెలిపారు.

# డా. ఇంతియాజ్ అహ్మద్ కు ప్రతిష్టాత్మక మైన "ఉర్దూ ఐకాన్" అవార్డు ప్రదానం.!

**-నంద్యాలను రాష్ట్రంలో ఉర్దూ ఐకాన్ గా నిలిపిన నేషనల్ విద్యా సంస్థలు... :డా.నౌమాన్, సమద్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 19:

నేషనల్ విద్యా సంస్థల అధినేత డా.ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ ఉర్దూ భాష అభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన "ఉర్దూ ఐకాన్" అవార్డును ఉర్దూ సాహిత్య కమిటి కార్వాన్-ఎ-ఉర్దూ ప్రదానం చేసింది. కమిటి చీఫ్ ప్యాట్రాన్ , ఉభయరాష్ట్రాల ఉర్దూ అకాడమీ మాజి ఛైర్మన్ డా.ఏస్.ఎండి నౌమాన్ , ఉర్దూ కమిటి అధ్యక్షులు ఎస్.అబ్దుల్ సమద్, కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్ చేతులు మీదుగా శాలువా కప్పి, మెమోంటో, పత్రంతో కళాశాలలో నిరాండంబరంగా జరిగిన కార్యక్రమంలో డా.ఇంతియాజ్ అహమ్మద్ ను ఘనంగా సత్కరించారు. ఉర్దూ డే సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అనారోగ్యం రీత్యా ఇంతియాజ్ అహ్మద్ హాజరు కాలేకపోవడంతో అయిన కళాశాలలో అవార్డు ప్రదానం చేసారు. ఈ



సంధర్భంగా డా.నౌమన్, అబ్దుల్ సమద్ మాట్లాడుతూ డా.ఇంతియాజ్ కి "ఉర్దూ ఐకాన్" అవార్డుకు ఎన్నిక చేయడంలో కార్వానే ఉర్దూ గర్వపడుతుందని, కళాశాల స్థాపించి , ఉన్నత విద్య అందిస్తూ, ఉర్దూ భాషాభివృద్దికి డా.ఇంతియాజ్ ఎంతో కృషి చేసి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచారని, ఎందరో విద్యార్థులకు ఉపాధి కల్పించారని డా.ఇంతియాజ్ సేవలను ప్రశంసించారు. సి.అజీస్ ప్రశంసా పత్రం చదివారు. అవార్డు గ్రహిత డా.ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యా సంస్థలు స్థాపించే టైంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న నేడు విద్యార్థులు తమ కాళ్ళపై నిలబడి సమాజం ఉన్నతస్థానాల్లో నిలబడి నందుకు ఎంతో ఆనందం కలుగుతుందని ఆనాడు తాను నాటిన చిన్న మొక్కలు నేడు ఎందరికో నీడనిస్తున్నాయి, తన జీవితం ధన్యమైందన్నారు. తన సేవలకు గుర్తించి గొప్ప బహుమానంగా తనకు "ఉర్దూ ఐకాన్" ప్రదానం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కళాశాల సేవలు తనకు ఎంతో ఇష్టమని, ఆనందాన్ని ఇచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జమీలుద్దీన్ ,అపూట ఉపాధ్యాయులు ముహమ్మద్ ఫరూఖ్,ముహమ్మద్ ఖాసిం, నూరుల్లా ప్రముఖులు రాయలసీమ చాంద్, నవాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 19: భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి శుభ సందర్భంగా ఆమె చిత్రపటానికి నంద్యాల టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య పూలమాల ఆమె భారతదేశానికి చేసిన సేవలను కొనియాడరీ ఈ కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి సూపర్ టు వాసు నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పుల్లయ్య సలాం ఆమోద్ బండి ఆత్మకూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం శేఖరు నరసింహులు రవి ప్రసాదు మరదలకు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి చింతలయ్య మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ భారతదేశాన్ని 18 సంవత్సరాల ప్రధానమంత్రిగా వారి తండ్రి జవహరాలు నెహ్రూ వెంట జైలుకు పోవడం జరిగింది బంగారు ఆభరణాలు రద్దు చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు కల్పించడం జరిగింది. నేటి తరం వారు కూడా గుర్తు ఉండేటట్టు భారతదేశంలో మందిరం ఇల్లు నామకరణం చేయడం జరిగింది. శ్రీమతి ఇందిరా గాంధీ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ నెలకొల్పడం జరిగింది నేటి ప్రధానమంత్రి మోడీ గారు ఆ యొక్క ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడము వ్యతిరేకిస్తున్నాం. ఏ ప్రధానమంత్రి అయినా గాని భారతదేశాన్ని ముందుకు తీసుకు పోవడంలో ముందు ఉండడం జరిగింది. ఈ ప్రధానమంత్రి భారతదేశాన్ని 20 సంవత్సరాలు నేడు మణిపూర్ అల్లర్లు జరుగుతున్న కూడా అక్కడ ఉన్న బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీది ఎక్కినట్లు ఉండి ప్రజలు భావిస్తున్నారు. కానీ మా యువ నాయకుడు రాహుల్ గాంధీ పాదయాత్రలో మనిపూరికి పోయి అక్కడ ఉన్న ప్రజలను ఓదార్చి వారికి ధైర్యం ఇస్తూ మేమున్నాము మేము మీకు అండగా ఉంటాము ప్రభుత్వం బాగానే మణిపూర్ కు న్యాయం చేస్తామని తెలియజేయడం జరిగింది శ్రీమతి ఇందిరా గాంధీ గారిని సొంత సెక్యూరిటీ గార్లే బలి తీసుకురావడం జరిగింది సూటిగా ప్రశ్నిస్తున్నాం మా కాంగ్రెస్ నాయకుడు భారతదేశం కోసం స్వతంత్రం కోసం బలి అవ్వడం జరిగింది మీ పార్టీ నాయకులు ఎవరైనా బలి అయ్యారా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం అన్నారు.

# తైక్వాండో పోటీలలో బాల అకాడమీ విద్యార్థుల ప్రభంజనం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 19: ఆంధ్రప్రదేశ్ 38వ తైక్వాండో సబ్ జూనియర్స్ యు-25 కేటగిరీలో బంగారుపతక విజేత బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ పాఠశాల విద్యార్థి కె. జీవన్ కృష్ణ బాల అకాడమీ పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ 38 వ తైక్వాండో సబ్ జూనియర్స్ యు-25 కేటగిరీ లో బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ లో మూడవ తరగతి చదువుతున్న కె.జీవన్ కృష్ణ నంద్యాల కు చెందిన కె.సూర్యప్రకాష్, బి. సంధ్యారాణి దంపతుల కుమారుడు బంగారు పతకాన్ని ,మరియు మెరిట్ సర్టిఫికెట్ ను ఎల్. డి.చంద్రమౌళి, సి.హర్షవర్ధన్ ప్రసాద్



ఉన్నాం.వీరస్వామి ఎస్.కె.అబ్దుల్ సలాం చేతుల మీదుగా అందుకున్నాడు. అదేవిధంగా ఈ నెల 29న హర్యానా రాష్ట్రం లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందాడు. ఈ జాతీయ స్థాయి పోటిలో పాల్గొని ఇందులోను విజయమును సాధించి నంద్యాల జిల్లాకి మంచి పేరును తీసుకురావాలని తెలియజేస్తున్నాము. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కుల మతాలకు అతీతంగా నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యతు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నేటి తరానికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని గ్రహించి పాఠశాలలో కొంత సమయం క్రీడలకు కేటాయించడం జరిగినది. విద్యార్థులకు ఏ క్రీడలో ఆసక్తి ఉందో తెలుసుకొని వారు ఆ క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నాము ఇందుకు మాకు అన్ని విధాలుగా సహకరించిన తల్లిదండ్రులకు మా ప్రత్యేక మైన ధన్యవాదములు తెలియజేస్తున్నాము.